అక్రమ రవాణాకు చెక్‌పెడతా

- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా
- ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరిస్తా
- బూర్గంపహాడ్ నూతన ఎస్సై సుమన్

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 13 (ప్రభన్యూస్): బూర్గంపహాడ్ మండలంలో అక్రమ ఇసుక, గంజాయి రవాణాను పూర్తిగా నిలువరించి చెక్ పెడతానని బూర్గంపహాడ్ నూతన ఎస్సై సుమన్ అన్నారు. మంగళవారం బూర్గంపహాడ్ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సుమన్ ఆంధ్రప్రభతో మాట్లాడారు. బూర్గంపహాడ్ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని, ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరిస్తానని అన్నారు. విధుల పట్ల ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై ఇంకా మంచి పేరు తీసుకువస్తానని అన్నారు. ప్రజలు తమకు సహకరించాలని కోరారు. ఎలాంటి అక్రమ రవాణా గానీ, అవాంఛనీయ ఘటనలు గానీ జరగకుండా తాను గానీ, సిబ్బంది గానీ విధుల పట్ల అంకిత భావంతో నడుచుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఎవరికీ ఇబ్బంది కలిగించకుండా పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే వాహనాలు నిలపాలని చెప్పారు. ఆటోలు, కార్లు, లారీలు పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపి తమకు సహకరించాలన్నారు. ఏ వాహనాన్ని నడిపే వారైనా లైసెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. మండలంలో కోడి పందేలు, పేకాట, చిత్తుబొమ్మ వంటివి నిర్వహిస్తే, ఆడేందుకు ప్రేరేపించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమాలు, అసాంఘిక కార్యక్రమాల సమాచారాన్ని తమ దృష్టికి తీసుకురావాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. మండలంలో ప్రశాంత వాతావరణం నెలకొనే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన ఎస్సై సుమన్ తెలిపారు.

బూర్గంపహాడ్ ఎస్ఐ సుమన్

అడవి జంతువులను వేటాడటానికి ఎవరైనా విద్యుత్ తీగలను అమరిస్తే కఠిన చర్యలు

సీఐ రవీందర్

గుండాల: గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ప్రజలు అడవి జంతువులను వేటాడటానికి ఎవరైనా వ్యక్తులు విద్యుత్తు తీగలను అమర్చినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని గుండాల సీఐఎల్ రవీందర్, ఈరోజు ఒక ప్రకటనను విడుదల చేశారు. కొన్ని రోజుల క్రితం ఈ విషయంపై సర్పంచులతోనూ అధికారులతోనూ సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు .అడవి జంతువులను వేటాడే వేటగాళ్లు కరెంట్ తీగలను ఏర్పాటు చేయడం వలన పంట పొలాలకు పనులకు వెళ్లే రైతులు, జంతువులు షాక్ నకు గురయ్యి ప్రాణాలను కోల్పోవడం జరుగుతుంది.జిల్లాలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు సంభవించి అమాయకులు ప్రాణాలను కోల్పోవడం జరిగిందని తెలియజేసారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ జంతువులను వేటాడటం కోసం కరెంటు తీగలను ఏర్పాటు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్ ఆపరేషన్లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఆఫీసర్ అడవిలో అక్రమంగా ఏర్పాటు చేసిన కరెంట్ తీగలకు తగిలి ప్రాణాలను కోల్పోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఎవరైనా వ్యక్తులు ఈ విధంగా అక్రమంగా కరెంటు తీగలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

బత్తుల సీతారాములు మృతికి మున్నూరుకాపు సంఘం నివాళి

మణుగూరు, ఫిబ్రవరి 13(ప్రభన్యూస్): మండలంలోని రాజీవ్ గాంధీ నగర్ గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘ నాయకులు బత్తుల సీతారాములు సోమవారం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మణుగూరు మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్‌లు మంగళవారం వారి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ..కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మున్నూరుకాపు సంఘం పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ వలసాల వెంకటరామారావు, పిఎసిఎస్ చైర్మన్ కుర్రీ నాగేశ్వరరావు, బత్తిని రామచందర్ , పోట్ల ముత్తయ్య, ఎడవల్లి వెంకటయ్య, లక్ష్మీశెట్టి ప్రసాద్, సుధా వెంకటేశ్వర్లు, మేడ నాగేశ్వరరావు, వనం సత్యనారాయణ, మామిడిపల్లి శ్రీనివాస్, పులిశెట్టి బాబు, కుక్కునూరు శ్రీకాంత్, ఆవుల నరసింహారావు తదితరులు ఉన్నారు.

మేడారం జాతర ఉత్సవ కమిటీలో గిరిజనేతరులను నియమించడం సరికాదు

మణుగూరు, ఫిబ్రవరి 13(ప్రభ న్యూస్): ఆసియా ఖండంలోనే ఆదివాసీల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు,జంపన్న, నాగులమ్మల జాతర తాత్కాలిక ఉత్సవ కమిటీలో గిరిజనేతరులను మెంబర్లుగా నియమించడం సరికాదని, ఇది ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలకు విరుద్ధమని ఆదివాసి సేన రాష్ట్ర కమిటీ సభ్యులు వజ్జా జ్యోతిబసు అన్నారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మేడారం జాతరను, ట్రస్ట్ బోర్డ్ ను అధికారంలో ఉన్న ప్రభుత్వాలు రాజకీయ కోణంలో చూస్తునారే.. తప్ప ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా పూర్తి స్థాయి జాతర ట్రస్ట్ బోర్డ్ ను నియమించడం లేదన్నారు. ఇది ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను విస్మరించడమేనని తెలిపారు. జాతరలో ప్రభుత్వ జోక్యం, దేవాదాయ శాఖ జోక్యం లేకుండా పూర్తి పూజారులు, ఆదివాసీలతోనే పూర్తి స్థాయి మేడారం జాతర కమిటీ వేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాత్కాలిక మేడారం ఉత్సవ కమిటీలో గిరిజనేతరులను మెంబర్లుగా ఉండడం వలన ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు దెబ్బ తినే అవకాశం ఉందన్నారు. జాతర ఉత్సవ కమిటీలో గిరిజనేతరులను తొలగించి గట్టు, గోత్రాల చెందిన వారితో పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో లీగల్ గా కూడా తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆదివాసీ సేన మండల కన్వీనర్ సోడే రవికుమార్, గనిబోయిన ముత్తయ్య, బండారు కృష్ణ పునేం నాగరాజు, కొండ్రు ప్రశాంత్, జోగ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు జ్యోతిబసు

అభివృద్ధి పనుల పట్ల ప్రభుత్వ పాలకులు దృష్టి సారించాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరసింహారావు, కార్యదర్శి బాబా

మాట్లడుతున్న నరసింహారావు, బాబా

ఆళ్లపల్లి ఫిబ్రవరి 13 (ప్రభన్యూస్): మండలంలోని అనేక గ్రామాలకు ప్రజల రవాణా, రాకపోకల సౌకర్యం కోసం కోట్ల రూపాయలతో వంతెనలను, సీసీ రోడ్లు, గ్రావెల్ రహదారులను గతేడాదిలో ప్రారంభించడం జరిగిందని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులు, ప్రజాప్రతినిధులు త్వరితగతిన పూర్తయ్యేందుకు దృష్టి సారించాలని, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, ప్రధాన కార్యదర్శి షేక్ బాబాలు మంగళవారం తెలిపారు. ఈ మేరకు వారు ఆంధ్రప్రభతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మాటలకే పరిమితమని, కార్యనిర్వహణ పనిచేతల్లో విఫలం చెందారని, దానికి నిదర్శనమే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆర్గారంటీల పథకాలతో పాటు రైతుబంధు, ఆసరా పింఛన్లు, విద్యుత్ మోరాయింపులే నిలువెత్తు నిదర్శనమని వారు విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజలకు వందల కోట్ల రూపాయలతో అభివృద్ధిని ఉరకల పరుగులు పెట్టించి, సస్యశ్యామలంగా తీర్చిదిద్దడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఏదేమైనప్పటికీ జల్లేరు కిన్నెరసానిపై హై లెవెల్ వంతెనను, బోడాయికుంట, చంద్రాపురం, లక్ష్మీపురం, రాఘవాపురం, ఏండ్లు గడుస్తున్న మన ఊరు మనబడి, కస్తూర్బా గాంధీ విద్యాలయ నిర్మాణంలో నత్త నడకన నడుస్తున్న పనులను శరవేగంగా నిర్మాణాలను చేపట్టి ప్రజలకు, విద్యార్థులకు వినియోగంలోకి తేవాలని వారు విజ్ఞప్తి చేశారు.

కార్మిక సమస్యలను పరిష్కరించండి

-ఐఎన్‌టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు

మణుగూరు(టౌన్), ఫిబ్రవరి 13(ప్రభ న్యూస్): సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కొండాపురం భూగర్భగని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు అన్నారు. మంగళవారం ఏరియాలోని కొండాపురం భూగర్భగనిలో పర్యటించి అక్కడి కార్మికులతో మాట్లాడి నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై గని అధికారి పి వీరభద్రరావు, మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, రక్షణ అధికారి ఆర్ మధుబాబులతో సమావేశమై చర్చించారు. అనంతరం ఫిట్ సేఫ్టీ మైన్స్ కమిటి పత్రాలను గని మేనేజర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు రామారావు, కెపియుజి ఫిట్ సెక్రటరి పి రామకృష్ణ వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ జీవి సురేష్‌బాబు, మైన్ కమిటి సభ్యులు ఏ దుర్గా ప్రసాద్, అజ్మీరా వెంకటేశ్వర్లు, సర్వే మజ్దూర్ టి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కమిటీ పత్రాలను అందజేస్తున్న ఐఎన్‌టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు

దేవుడు కలిపిన బంధం..యముడు కూడా విడదీయలేదు

-భర్త చనిపోయిన కొన్ని గంటలకే భార్య మృతి

-దహన సంస్కారాలకు వైస్ఎంపిపి ఆర్థిక సహాయం:

ఆర్థిక సహాయం అందజేస్తున్న వైస్ఎంపిపి కంది సుబ్బారెడ్డి

పినపాక, ఫిబ్రవరి 13(ప్రభ న్యూస్): ఎన్నో జన్మల పుణ్యం చేసుకుంటే కానీ భార్యభర్తల బంధంతో ఒక్కటవుతారని పెద్దవారు చెప్పేవారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు మధ్య పెళ్లి మండపంలో భర్తకు ఆరోప్రాణంగా భార్యభర్తలు ఒక్కటవుతారు. కలకాలం చిలకాగోరింకల్లా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని ముందుకు సాగిన ఆ జంట... దేవుడు కలిపిన బంధం..యముడు కూడా విడదీయలేడని.. భర్త మరణించిన కొన్ని గంటలకే భార్య కూడా మృతి చెందింది. ఈ హృదయ విదారకర ఘటన మండల కేంద్రంలోని పినపాక గ్రామంలో చోటుచేసుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పినపాక గ్రామానికి చెందిన సుంకరి రాములు(80)-సుంకరి నర్సమ్మ (75) దంపతులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తూ మంచానికే పరిమిత మయ్యారు. పరిస్థితి విషమించి సుంకరి రాములు అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందగా.. భార్య నర్సమ్మ రాత్రి భర్త మరణిం చిన కొన్ని గంటలకే మృతి చెందింది. సుంకరి రాములు గతంలో ఉమ్మడి పినపాక గ్రామపంచాయితీ సర్పంచ్‌గా రెండు దఫాలుగా సేవలు అందించారు. భార్యభర్తలు అన్యోన్యంగా జీవిస్తూ.. 60ఏళ్ళ పాటు పచ్చని సంసారాన్ని పిల్లాపాపలతో సంతోషంగా గడిపారు. ఒకరిని విడిచి మరొకరు ఉండలేని భార్యభర్తల్లో ఒకరు మృతి చెందిన కొన్ని గంటలకే మరొకరు మృతి చెందడంతో ఆ కుటుంబంలోనే కాదు గ్రామంలో కూడా విషాదఛాయలు అలుము కున్నాయి. భార్యభర్తల బంధంతో ఒక్కటైనా వారు మరణంలో కూడా ఒకరిని విడిచి మరొకరు ఉండలేక మరణించడంతో ఆ బంధం ఎంతో గొప్పదంటూ పలువురు స్థానికులు కొనియాడుతున్నారు. ఈ పుణ్యదంప తులకు ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. సుంకరి రాములు- నర్సమ్మలు మరణించిన విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు. పినపాక మాజీ సర్పంచ్ సుంకరి రాములు, భార్య సుంకరి నర్సమ్మలు సోమవారం ఆనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న పినపాక వైస్ఎంపిపి కంది సుబ్బారెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయన్ని మృతుల కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సేర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 28.02.2024న మ॥12.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	101042517723	తొమ్మండ్రు రజని	తండ్రి డివి కాల్విన్	మధిర, ఖమ్మం, ఖమ్మం, తెలంగాణ 507203	09-09-2023	215673.17

వేలం తేది : 28.02.2024న మ॥12.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్